# నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి



2


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 16 ఏప్రిల్, 2026 | పేజీలు : 08


# 16న ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక

### జిల్లా కలెక్టర్ హైమావతి




**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యక్రమం నిర్వహణ ఏప్రిల్ 16న నిర్వహించే మండల సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏప్రిల్ 16న నిర్వహించే మండల సభ ఏర్పాట్ల గురించి జిల్లా అధికారులు మండల స్థాయిలో ఎంపిడిఓ,తహశీల్దార్, ఎంఈఓ, మెడికల్ ఆఫీసర్, అగ్రికల్చర్, హౌజింగ్ పంచాయతీ రాజ్,ఎఈలు, ఎపిఎం, ఐసిడిసి ఇతర శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యచరణ ప్రక్రియలో ఏప్రిల్ 2న గ్రామసభలు విజయవంతం చేశారని, 16న జరిగే మండల సభల నిర్వహణ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. మండల సభ ఏర్పాట్లు నిర్వహణ, పూర్తి బాధ్యత ఎంపిడిఓలదే అన్నారు. వివిధ శాఖల అధికారులతో కోఆర్డినేట్ చేసుకొని ప్రభుత్వ పథకాల అమలు గుర్చి మండల స్థాయిలో మంచి ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం 99 రోజుల కార్యక్రమంలో ఒక్క వారం, ఒక్క థీమ్‌కి కేటాయించారు. ఈ వారం థీమ్ ఆలైవ్, అరైవ్ గురించి రవాణ,పోలీసు అధికారులతో ప్రతిజ్ఞ, థీమ్ ముఖ్య ఉద్దేశం సభలో చర్చించాలన్నారు. జిల్లా అధికారులు మీకు కేటాయించిన మండల సభల నిర్వహణ గురించి ముందస్తు సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు,రేషన్‌కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,ఇ గృహాలక్ష్మి, గృహాజ్యోతి, ఇందిరా మహిళాశక్తి, బ్యాంక్ లింకేజి,వడ్డి రుణాలు. ఇందిరమ్మ చీరల పంపిణి, ఎన్ఆర్ఈజిసిలో చేపట్టిన పనులు, సన్నబియ్యం, పంపిణీ గ్యాస్ సిలిండర్ సబ్సిడి, సన్నవడ్లకు బోనస్, రైతుభరోసా,రైతురుణమాఫీ, సంబంధించిన పూర్తి సమాచారాన్ని లబ్దిదారులు నంబర్, ప్రభుత్వం అందచేసిన నిధులు గురించి చర్చించాలి. జూన్ 2 నుండి ప్రభుత్వం అమలు చేయపోయే కొత్త పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. మండల సథలను మండల స్థాయి అధికారులు అందరు సమన్వయంతో ఒక పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు అబ్దుల్ హమీద్, లక్ష్మి కిరణ్, జడ్పిసిఈఓ రమేశ్. డిఆర్‌డిఓ జైదేవ్, డిపిఓ రవీందర్, డిడబ్లుఓ శారద, ఇరిగేషన్‌ఈఈ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అత్యుత్తమ మార్కులు.. సాధించడం అభినందనీయం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



**ప్రజాపక్షం/హనుమకొండ:** జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీలు, మోడల్ కళాశాలలకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పేర్కొన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాల్లో మెరిట్ మార్కులు సాధించిన జిల్లాలోని కేజీబీవీలు, మోడల్ స్కూల్ , కళాశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ చదువు ప్రస్థానం, సాధించిన విజయాల గురించి, భవిష్యత్ లక్ష్యాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సమగ్ర సౌకర్యాలు, ప్రోత్సాహక చర్యలు, తల్లిదండ్రులు, అధ్యాపకుల సమిష్టి కృషి వల్లే విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగారని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించడం ఆనందదాయకమన్నారు. రాబోయే జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు సమగ్రంగా సన్నద్ధమై, అక్కడ కూడా ఉత్తమ ర్యాంకులు సాధించాలని సూచించారు.విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టాలని, యూపీఎస్సీ, గ్రూప్స్ వంటి ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ధైర్యంగా ముందుకు సాగాలని, స్పష్టమైన లక్ష్యంతో కష్టపడితే విజయం సాధ్యమని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ విద్యార్థులు ప్రైవేట్‌కు దీటుగా ప్రతిభ చాటడం గర్వకారణమన్నారు.

2

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### జిల్లా ఎస్‌పి సిరిశెట్టి సంకీర్త్



2

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలు, సైబర్ క్రైమ్, గంజాయి నివారణ, సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత పై భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని పుష్ప గ్రాండ్ హాల్లో జిల్లా లో సర్పంచులు కౌన్సిలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రోడ్డు భద్రత అనేది అందరి బాధ్యతగా భావించాలని జిల్లాలో అనేక రోడ్డు ప్రమాదాల్లో మరణించడం వల్ల ఎందరో తల్లిదండ్రులకు కడుపు కోత మిగిలింది అన్నారు. ముఖ్యంగా యువకులు మాదక ద్రవ్యాలు మత్తు పానీయాలకు బానిస కావద్దని, గంజాయి డ్రగ్స్ మత్తుకు బానిసై తమ విలువైన జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని రోడ్డుపై వెళ్లేటప్పుడు నియమ నిబంధనలు పాటించి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని తెలిపారు. గ్రామాల్లో యువత గంజాయి డ్రగ్స్ కు అలవాటు పడుతున్నారని దాన్ని నివారించడం కోసం ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి మీ గ్రామాల్లో ఉన్న యువతను చెడు మార్గంలో నడవకుండా మంచి మార్గంలో నడిచే విధంగా చేయడమే మన అందరి బాధ్యత అని అన్నారు.దొంగతనాలు జరుగుతున్నాయని ప్రతి గ్రామంలో సర్పంచ్ చొరవ చూపి సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని

# ప్రజాల సమస్యలకు పరిష్కారమే మండల సభల ప్రధాన లక్ష్యం

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాపక్షం/కొడకండ్ల:** ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం మండల సభల ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం జిల్లాలోని కొడకండ్ల మండలంలోని తహశిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ సేవలు, దస్త్రాల నిర్వహణ, హాజరు పట్టికలు, తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. అనంతరం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 16న జరిగే మండల సభల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం ఏర్పాటుచేసి సమీక్షించారు. సభను సమర్ధవంతంగా నిర్వహించాలని, సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన మైక్ నిర్వహణ, మౌళిక సదుపాయాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణ పీడీ మాతృనాయక్, బీసీ సంక్షేమ శాఖాధికారి నరసింహరావు, ఎంపీడీవోలు నాగశేసాద్రి సూరి, వెంకటేష్, తహశిల్దార్ అనిల్‌బాబు, పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన సర్పంచ్ శ్రీలత

**ప్రజాపక్షం /నడికూడ:** ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థుల వల్లనే సమాజంలో మానవ వికాసం జరుగుతుందని కౌకొండ గ్రామసర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్ తెలిపారు.నడికూడ మండల పరిధిలోని కౌకొండ గ్రామ ప్రాథమిక పాఠశాల నుండి 4గురు విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికైన సందర్భంగా అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలోని బడిఈడు పిల్లలందరు ప్రభుత్వబడిలో చేర్పించి విద్యను ఆర్జించి ఊరికి మంచి పేరు తేవాలని సూచించారు.పాఠశాల హెడ్మాస్టర్ రావుల రమేష్ మాట్లాడుతూ గత రెండు సం.లుగా మా పాఠశాలలో విధ్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందిస్తూ ఇప్పటి వరకు 10మంది విధ్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికయ్యేందుకు కృషి చేశామని తెలిపారు. రాబోయే విద్యా సం.లో గ్రామంలోని విద్యార్థులందరు ప్రభుత్వబడిలో చేర్పించాలని తల్లి దండ్రులకు విజ్ఞప్తి చేశారు.గురుకులానికి ఎంపికైన విద్యార్థులను మెడల్స్ తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానప్రసునాంబ, ఉపాధ్యాయులు రాజేందర్,మనోహర్, సర్దార్, సాంబరాజు,శ్యామ్ పాల్గొన్నారు.

## చదువు భవిష్యత్‌కు మార్గదర్శి

### జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** చదువు భవిష్యత్ కు మార్గదర్శియే కాక సమాజాన్ని మార్చే శక్తినిస్తుందని జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న అన్నారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఆమేర్ ఆలీఖాన్, పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసాని సురేష్, డాక్టర్ చూరేపల్లి రవి కుమార్, అబ్బు గోపాల్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా సతీష్, బుకేబేరర్ సిద్ధోజు సునంద, ఆశోక్, సులోచన, పరిశోధకులు విద్యార్థులు


## నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

**ప్రజాపక్షం / వేలేరు :** నేటి ఆధునిక సమాజంలో నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు 'డేగకన్ను'లాగ పనిచేస్తూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు దోహద పడుతున్నాయని కాజిపేట ఎసిపి పింగిళి ప్రశాంత్ రెడ్డి అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని శాలపల్లి,బండ తండ,చింతలతండ, గ్రామాలలో ఏర్పాటు చేసిన 19 సీసీ కెమెరాలను ఆయన ప్రారంబించారు,ఈసంధర్భంగా శాలపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామసర్పంచ్ కూరపాటి అశోక్ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅథిధిగా ఎసిపి ప్రశాంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు.ఇతర అసాంఘీక కార్యకళాపాలను తగ్గిస్తాయి కనుక మీమీగ్రామాలలో ప్రతిఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలను అనునిత్యం పనిచేసే విధంగా చూసుకోవాలని కోరారు,అనంతరం గ్రామంలో కూరపాటి రమేష్ హెల్మెట్‌ల దాత ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్‌లను ఎసిపి ప్రశాంత్‌రెడ్డికి అందించగా ఎసిపి కొంతమందికి అందించి వాహన దారులు సురక్షితంగా వాహనాలను నడుపాలను రోడ్డభద్రత నియమాలను పాటించాలని అన్నారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరి వాడు

### ఉపాధ్యాయ నాయకులు రామ బ్రహ్మం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** అంబేద్కర్ అందరి వాడు అని ఉపాధ్యాయ నాయకులు ఎస్. రామ బ్రహ్మం అన్నారు.డాక్టర్ బీఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సభ హనుమాన్ నగర్ లోని కాదంబరి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లా అరసం అధ్యక్షులు బూర భిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ దళిత కుటుంబంలో జన్మించి అనేక అవమానాలు ఎదుర్కొన్నారని, ఉన్నత చదువులు చదివిన గొప్పవిజ్ఞాన ఖని అని, ప్రపంచ స్థాయి మేధావిగా నిలిచారని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపాధ్యాయ నాయకులు ఎస్. రామ బ్రహ్మం మాట్లాడుతూ డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ కొందరి వాడు కాదని అందరి వాడని, బడుగులు జీవితాల బాగు కొరకు ఎంతగానో తపంచి పోరాడిన యోధుడని, భారత ప్రజలకు గొప్పనైన రాజ్యాంగాన్ని రచించిన మహామేధావని అన్నారు. అయితే భారత పాలకులు భారతరాజ్యాంగాన్ని అమలు చేయడంలో చిత్తశుద్ధి లోపించిందని, దానికి అనేక ఆటంకాలు కల్పిస్తూనే ఉన్నారని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో నిధి, బోయిని రాజేందర్, డాక్టర్ వెంకటి, రమేష్ తదితరులు ప్రసంగించారు.

# డాక్యుమెంటేషన్ వర్తమాన సమాజానికి మార్గదర్శి

### కేయూ ఉపకులపతి ఆచార్య ప్రతాపరెడ్డి



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** హనుమకొండ సుబేదారి లోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రజా సంబంధాల (పిఆర్ఓ) కార్యాలయం ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి సంబంధించిన పత్రికా, మీడియా క్లిప్పింగ్స్ వార్షిక నివేదికను విడుదల చేశారు. ఈ నివేదికను కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి, కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం , ఓ ఎస్ డి ఆచార్య వెంకట్రాంరెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి బుధవారం లాంఛనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ మాన్యువల్ డాక్యుమెంటేషన్ ప్రస్తుత సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన అంశమని పేర్కొన్నారు. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో కూడా పత్రాల రూపంలో సమాచారాన్ని భద్రపరచడం అవసరం తగ్గలేదని స్పష్టం చేశారు. భవిష్యత్ తరాలకు సరైన ఆధారాలు అందించడంలో డాక్యుమెంటేషన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాల పౌర సంబంధాల విభాగం చేపట్టిన ఈ కార్యక్రమం విశేష ప్రాశస్త్యాన్ని సంతరించుకుందని తెలిపారు.

# మోడీ మతోన్మాద ఫాసిజం దేశానికి ప్రమాదకరం

### ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాల దిక్సూచి కామ్రేడ్ జార్జి రెడ్డి



**ప్రజాపక్షం/ వరంగల్ :** మోడీ మతోన్మాద ఫాసిజం దేశానికి ప్రమాదకరమని, ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాల దిక్సూచిగా జార్జి రెడ్డి స్ఫూర్తిగా నిలిచాడని పిడిఎస్‌యు పూర్వ విద్యార్థి రాష్ట్ర నాయకులు బండి కోటేశ్వరరావు, తీగల జీవన్, రాచర్ల బాలరాజు, నున్న అప్పారావులు అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ప్రస్తుత, పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఇండియన్ ఐన్ స్టీన్, హైదరాబాద్ చేగువేరా, ఉస్మానియా అరుణతార, పిడిఎస్‌యు వ్యవస్థాపకులు కామ్రేడ్ జార్జి రెడ్డి 54 వ వర్ధంతి వేడుకలను వరంగపట్టణంలోని ఖిలా వరంగల్ లో మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముందుగా కాగడాల ప్రదర్శన ఖిలా వరంగల్ మెట్టు నుండి చమన్ వరకు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రశ్నించే వారిని అర్బన్ నక్సల్స్ గా, మతోన్మాదులను దేశ భక్తులుగా చిత్రీకరించి మతోన్మాద ఫాసిజాన్ని పెంచి పోషిస్తున్నదని, ఇది దేశ ప్రజల ఐక్యతకు, దేశ లౌకిక వ్యవస్థకు, భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తికి పెను ప్రమాదకరంగా మారుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో మోదీ మతోన్మాదానికి, డోనాల్డ్ ట్రంప్ సామ్రాజ్యవాద యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. నేటి విద్యార్థులంతా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని ప్రగతిశీల భావజాల వ్యాప్తికై కృషి చేయాలన్నారు. దేశంలోని పేదలందరికీ ఉచితంగా నాణ్యమైన సమాన విద్య, వైద్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం సంఘటితమై విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రమేష్, పూసల సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, గంద్రాతి హరిబాబు, పిడిఎస్‌యు పూర్వ విద్యార్థులు ప్రశాంత్, రంజిత్, విష్ణు లతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా విప్లవ విద్యార్థి సంఘాల (పిడిఎస్‌యు) నేతలు మొగిలి వెంకట్ రెడ్డి, నరసింహారావు, రాచకొండ రంజిత్ కుమార్, మర్రి మహేష్, బోయినపల్లి అజయ్, వంశీ, అర్జున్, కావ్య, అనూష, దండు వినయ్, సంగీత, శివ, ఆదర్శ, బిక్షిత్, అనిల్, రాంబాబు, పవన్, సాయి, గణేష్, హర్షిత, చందన, నందు, సిద్ధార్థ్, సద్దాం, చందు, అక్షర, తదితరులు పాల్గొన్నారు.

# టిఉయుడబ్ల్యూజె(ఐజెయు) నూతన డైరీ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం టియూడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో రూపొందించిన 2026 ఉగాది డైరీని టియూడబ్ల్యూజే(ఐజేయూ) వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్ మండల అధికారులు తహాసీల్దారు శ్రీనివాస్, ఎంపిడిఓ కిషన్, సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ రాజేందర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సురేష్, నాజర్, పరమేష్, యాదగిరి, సందీప్, రాజు, అక్బర్, నాగరాజు, శ్రీను, ప్రసాద్‌రావు, వేణు, రాజేందర్, మల్లేష్, లక్ష్మణ్, శ్రీకాంత్, ఇక్బాల్, శ్రీను, సింహాద్రి, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ యువకులు దళిత రత్న అవార్డులు

**ప్రజాపక్షం/జనగామ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జనగామకు చెందిన యువకులు రాష్ట్ర స్థాయి దళిత రత్న అవార్డులు దక్కాయి. జనగామ పట్టణానికి చెందిన పాత్రికేయుడు మాచర్ల ఆశీష్, సామాజిక కార్యకర్త సల్లా మహేష్‌లకు దళిత రత్న అవార్డు దక్కగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో అందుకున్నారు. మహానీయల జయంతి ఉత్సవాల కమిటి వైస్ ఛైర్మన్ రోజా రాణి, ఉత్సవాల కమిటి రాష్ట్ర కన్వీనర్ జేరిపోతుల పరశురామ్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. దళితరత్న అవార్డులు అందుకున్న ఆశీష్, మహేష్‌లను జనగామ ఉత్సవాల కమిటితో పాటు పలువురు అభినందించారు.

## మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** మహిళలు ఆర్థిక స్వలంబన సాధించడం ద్వారా కుటుంబ వ్యవస్థ బలపడుతుందని భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రమణారావు తెలియజేశారు. కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అంబేద్కర్ స్వయం శిక్షణ లో భాగంగా ఏర్పాటు చేసిన టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మహిళ సాధికారత ప్రాధాన్యతను వివరించారు. కళాశాల పూర్వ విద్యార్థులు వితరణ చేసిన కుట్టుమిషన్లతో ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని పూర్వ విద్యార్థుల సమన్వయకర్త డాక్టర్ రుక్సానా మహమ్మద్ తెలియజేశారు.

## విద్యార్థులు అత్యుత్తమ మార్కులు.. సాధించడం అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన వసతులు కల్పిస్తోందని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు.తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం ఎంతో కృషి చేస్తారని, వారి ఆశలను నెరవేర్చే దిశగా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు 990కి పైగా మార్కులు సాధించడం విశేషమని, ఇది గర్వించదగిన విషయం అని అన్నారు. స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే ప్రతి విద్యార్థి విజయాన్ని సాధించగలడని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లాకు చెందిన 36 మంది మెరిట్ విద్యార్థులను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. సంబంధిత కళాశాలల అధ్యాపకులను కూడా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి గోపాల్, జిల్లా విద్యా శాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, జీసీడీవో సునీత, వివిధ కళాశాలల అధ్యాపకులు, మెరిట్ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేరస్థున్ని గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని దీనికి సర్పంచులు సహకరించాలన్నారు.అనేకమంది సైబర్ క్రైమ్ తో మిమ్ములను మోసం చేస్తున్నారని వాటిని వెంటనే గుర్తించి పోలీస్ శాఖకు తెలియజేస్తే మీకు సహాయ సహకారాలు అందిస్తామని, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.అట్లాగే గ్రామాల్లో బాల్యవివాహాలు జరుగుతున్నాయని వాటిని నివారించే బాధ్యత సర్పంచులు తీసుకోవాలని, మన ఊరు మన అభివృద్ధి మన బాధ్యతగా భావించి సర్పంచ్ లు పోలీస్ శాఖకు సహకరించి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, సీఐలు నరేష్ కుమార్ మల్లేష్ యాదవ్, కరుణాకర్, పలు గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# మెడికవర్ హాస్పిటల్లో క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ నిపుణుల అవగాహన



**ప్రజాపక్షం /వరంగల్ టౌన్ :** మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన నిపుణులు మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్‌ను సందర్శించి క్యాన్సర్‌పై అవగాహన కల్పించే ఉద్దేశంతో బుధవారం ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్యాన్సర్ చికిత్సలో తాజా అభివృద్ధులు, ఆధునిక సాంకేతికతలు, సమగ్ర వైద్య విధానాలపై వివరించారు. క్యాన్సర్ అనగానే భయపడే పరిస్థితి ఇప్పటికీ సమాజంలో కనిపిస్తున్నప్పటికీ, ఆధునిక వైద్య సాంకేతికతలతో ఇప్పుడు ఈ వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించడం, చికిత్స చేయడం సాధ్యమవుతోందని మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ నిపుణులు తెలిపారు. క్యాన్సర్ చికిత్సలో తాజా అభివృద్ధులు, ప్రెసిషన్ థెరపీలు, సమగ్ర వైద్య విధానాలు అనే అంశంపై నిర్వహించిన ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడారు.రేడియేషన్ ఆంకాలజిస్టు డాక్టర్ కంద్ర ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక రేడియేషన్ పద్ధతులు అత్యంత ఖచ్చితత్వంతో పనిచేస్తూ, కేవలం క్యాన్సర్ కణాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటాయని, దీనివల్ల ఆరోగ్యకర కణజాలానికి నష్టం తగ్గుతుందని చెప్పారు. తద్వారా రోగులు తక్కువ దుష్ప్రభావాలతో వేగంగా కోలుకునే అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు.మెడికల్ ఆంకాలజిస్టు డాక్టర్ ఏ. వేణుగోపాల్ మాట్లాడుతూ, ప్రస్తుతం క్యాన్సర్ చికిత్స వ్యక్తిగత వైద్య విధానాల వైపు వేగంగా మారుతోందని, ప్రతి రోగి శరీర నిర్మాణం, వ్యాధి దశను బట్టి ప్రత్యేకంగా చికిత్సను రూపొందిస్తున్నామని వివరించారు. ఈ విధానం ద్వారా చికిత్స ఫలితాలు మరింత మెరుగవుతున్నాయని చెప్పారు.నిపుణులు వెల్లడించిన వివరాల ప్రకారం, తెలంగాణలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. జీవనశైలి మార్పులు, ఆలస్యంగా పరీక్షలు చేయించుకోవడం, అవగాహన లోపం వంటి కారణాలు ఇందుకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. అయితే ముందుగానే గుర్తించి సరైన సమయంలో చికిత్స ప్రారంభిస్తే, క్యాన్సర్‌ను విజయవంతంగా ఎదుర్కొనవచ్చని వారు స్పష్టం చేశారు.అదేవిధంగా, మల్టీడిసిప్లినరీ విధానం ద్వారా ఆంకాలజిస్టులు, రేడియాలజిస్టులు, సర్జన్లు, ఇతర నిపుణులు కలిసి ప్రతి రోగికి సమగ్ర చికిత్సను అందిస్తున్నారని తెలిపారు.

## 16న నడికూడ మండల స్థాయి సమావేశం

### నడికూడ మండల ఎంపిడిఒ

**ప్రజాపక్షం /నడికూడ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 90 రోజుల కార్యచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్) లో భాగంగా వివిధ పథకాల అమలులో పాలనలో ప్రజల భాగస్వామ్యము పెంపొందించడానికై ఈనెల 16 తేదీ గురువారం ఉదయం10 గంటలకు నడికూడ రైతు వేదిక నందు మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయబడుతుందని కావున ప్రజా ప్రతినిధులు,హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా నడికూడ మండల ఎంపిడిఓ రామకృష్ణ కోరారు.

# భద్రకాళి భద్రేశ్వర కల్యాణ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఓరుగల్లు నగరంలోని సూపర్ సిద్ధ కాళీ దేవాలయంలో ఈ నెల ఆదివారం 19 నుండి గురువారం 30వ తేదీ వరకు శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాల కరపత్ర పోస్టర్ ఆవిష్కరణను ఆలయ ప్రధాన పూజారి భద్రకాళి శేషు, అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి రామల సునీత, వ్యవస్థాపక ధర్మకర్త చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ముఖ్య అర్చకులు ఎక్స్ అఫీషియో మెంబర్ పి నరసింహమూర్తి, ధర్మకర్తలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భద్రకాళి భద్రేశ్వర శ్రీ కళ్యాణ మహోత్సవం కన్నుల పండగగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు అసిస్టెంట్ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి రామల సునీత వెల్లడించారు. భద్రకాళి ఆలయ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 12 రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమాలు వివరాలు తెలిపారు. శ్రీ భద్రకాళి భద్రేశ్వర కళ్యాణ మహోత్సవాలు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు వాహన సేవా కార్యక్రమాలు జరుగుతాయని, అలాగే శ్రీ భద్రకాళి భద్రేశ్వర కళ్యాణ మహోత్సవంలో సాయంత్రం ఏడు గంటలకు కూర్చునే భక్తులు రూ.516 చెల్లించి రసీదు పొందాలని తెలిపారు. అలాగే వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఎండాకాలం కాబట్టి చలువ పందిళ్లు ఏర్పాటు చేశామని, మంచినీటి సౌకర్యం, క్యూలైన్ ఏర్పాట్లు, పార్కింగ్ లైటింగ్, తదితర ఏర్పాట్లు చేశామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి రామల సునీత, ముఖ్య అర్చకులు ఎక్స్ అఫీషియో మెంబర్ పి నరసింహమూర్తి, ధర్మకర్తలు వీరన్న, కటకం రాములు, గాదె శ్రావణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తోగరు క్రాంతి, స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగుల ఆంజనేయులు, భారతి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, మూగ శ్రీనివాస్, సిరివీలు శ్రీధర్ రావు, ముఖ్య అర్చకులు, పాల్గొన్నారు

# రూ.లక్ష కోట్ల ఏయూఎం మైలురాయిని చేరుకున్న పిరమల్ ఫైనాన్స్




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రిటైల్ రంగంపై ప్రధానంగా దృష్టి సారిస్తూ పనిచేసే ప్రముఖ ఎన్బీఎఫ్సీగా పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ తన వృద్ధి ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. కంపెనీ మొత్తం అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (ఏయూఎం) విలువ రూ. 1 లక్ష కోట్ల మైలురాయిని అధిగమించింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు భారతదేశంలోని ప్రాంతీయ, సెమీఅర్బన్ మార్కెట్లలో కంపెనీ బలమైన ఎదుగుదలను ఈ విజయం స్పష్టంగా ప్రతిబింబిస్తుంది.పిరమల్ ఫైనాన్స్‌కు ఆంధ్రప్రదేశ్ ఒక ప్రధాన మార్కెట్‌గా కొనసాగుతోంది. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కర్నూలు వంటి ప్రధాన నగరాల్లో ఉన్న 31 బ్రాంచిల మద్దతుతో కంపెనీకి బలమైన లోన్ బుక్ ఉంది. రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న నగరాలు, పట్టణాల్లో ప్రధానంగా హోమ్ లోన్, బిజినెస్ లోన్లకు డిమాండ్ బాగా పెరుగుతోంది.గత నాలుగు సంవత్సరాల్లో, కంపెనీ తన పంపిణీ నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించింది. ఇది ఎఫ్ వై21లో గల 20 బ్రాంచిల నుంచి ఇప్పుడు 26 రాష్ట్రాల్లోని 460 నగరాల్లో గల 650కి పైగా బ్రాంచిలకు విస్తరించింది. ఈ విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని అనేక జిల్లాలతో పాటు టయర్2, టయర్3 మార్కెట్లలోకి కంపెనీ విస్తరించింది. ప్రాంతీయ వృద్ధి మార్కెట్లపై ప్రధానంగా దృష్టి సారిస్తూనే, రాబోయే సంవత్సరాల్లో దేశ వ్యాప్తంగా 1,000 ప్రాంతాలకు విస్తరించాలనే లక్ష్యాన్ని కంపెనీ నిర్దేశించుకుంది.పిరమల్ ఫైనాన్స్ తన రిటైల్ రుణ వ్యాపారంలో స్థిరమైన వృద్ధిని కొనసాగిస్తూ, ఎఫ్ వై28 నాటికి రూ. 1.5 లక్షల కోట్ల ఏయూఎంను చేరుకునే లక్ష్యం దిశగా ముందుకు సాగుతోంది. తన ఎఫ్ వై27 వ్యూహంలో భాగంగా గ్రామీణ రుణాలు, గోల్డ్ లోన్ల రంగంలో మరింత విస్తరించడం కోసం కంపెనీ ప్రణాళిక రూపొందిస్తోంది. దీని ద్వారా బలహీనంగా ఉన్న మార్కెట్లలోనూ తన ఉనికిని మరింత బలపరిచే దిశగా కంపెనీ పురోగమిస్తోంది.గత నాలుగు సంవత్సరాల్లో సంస్థ రిటైల్ రుణ వ్యాపారం దాదాపు 4 రెట్లు పెరిగింది. దీంతో దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎన్బీఎఫ్సీలలో ఒకటిగా కంపెనీ నిలిచింది. హోమ్ లోన్లు, లోన్ ఎగైనెస్ట్ ప్రాపర్టీలు (ఆస్తి తనఖా రుణాలు), చిన్న బిజినెస్ లోన్లు, డిజిటల్ పర్సనల్ లోన్లు, యూజ్డ్‌కార్ల కోసం లోన్లు వంటి సేవలతో, ఎఫ్ వై20లో కేవలం రెండు ప్రోడక్టులతో ప్రారంభమైన పోర్ట్‌ఫోలియో ఇప్పుడు దాదాపు 20 ప్రోడక్టులకు విస్తరించిందని ఎండీ, సీఈఓ, పిరమల్ ఫైనాన్స్ జైరామ్ శ్రీధరన్ పేర్కొన్నారు. రూ. 1 లక్ష కోట్ల ఏయూఎం మైలురాయిని అధిగమించడం... ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న, సెమీఅర్బన్ ప్రాంతాల్లోని మా వినియోగదారులు తమ పట్ల ఉంచిన నమ్మకానికి నిదర్శనం. మెట్రో నగరాల్లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోనూ రుణాలకు గల మంచి డిమాండ్ కారణంగా ఆంధ్రప్రదేశ్ మాకు ఒక ప్రధాన వృద్ధి మార్కెట్‌గా మారిందన్నారు. విస్తరించడంలో భాగంగా మేము సాంకేతికత, డేటా ఆధారిత మదింపు విధానాల ద్వారా దేశవ్యాప్తంగా బాధ్యతాయుత రుణ సేవలను విస్తరించడానికి కట్టుబడి ఉన్నామన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న గందె వెంకటేశ్వర్లు

### గుమస్తా కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/పరకాల :** కష్టాల్లో ఉన్న వారికి నేనున్నానంటూ అండగా నిలుస్తూ పరకాల కుంకుమేశ్వర స్వామి దేవస్థాన మాజీ చైర్మన్, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు తన ఉదారతను చాటుకున్నారు. తమ వద్ద గుమస్తాగా పని చేస్తున్న వ్యక్తి కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు తక్షణమే స్పందించి పెద్ద మనసుతో ఆదుకున్నారు. బాధిత కుటుంబం పరకాలలోని ఒక ఫర్టిలైజర్ షాపులో గుమస్తాగా పనిచేస్తున్న సాధు గౌతమ్ తండ్రి సాదు రాములు ఇటీవల మరణించారు.ఆర్థిక తోడ్పాటు లేక తండ్రి మరణంతో గౌతమ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న యజమాని గందె వెంకటేశ్వర్లు, మానవతా దృక్పథంతో స్పందించారు. బాధిత కుటుంబానికి తక్షణ ఉపశమనం కింద రూ. 25,000 (ఇరవై ఐదు వేల రూపాయలు) నగదును అందజేశారు.సామాజిక బాధ్యతగా భావించాలి.ఈ సందర్భంగా గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు మనకు తోచిన సహాయం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. కష్టకాలంలో తమ కుటుంబాన్ని ఆదుకున్నందుకు గౌతమ్, స్థానికులు వెంకటేశ్వర్లుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చేసిన ఈ సాయం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# హసన్ పర్తిలో డిసిసిబి నూతన శాఖ ప్రారంభం






**ప్రజాపక్షం/హసన్ పర్తి :** వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు హసన్ పర్తి నూతన శాఖ, హసన్ పర్తి లోని పీఏసీఎస్ హసన్ పర్తి భవనంలో త్వరలో ప్రారంభం కానుంది.ఈ నూతన శాఖ ప్రారంభంతో హసన్ పర్తి మండలంతో పాటు సమీప గ్రామాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ అవుతాయి. ఇప్పటివరకు బ్యాంకింగ్ అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండగా, ఇకపై స్థానికంగానే సేవలు పొందే వీలుంటుంది.ప్రత్యేకంగా రైతులకు పంట రుణాలు, పశుసంవర్ధక రుణాలు, స్వయం ఉపాధి రుణాలు అందుబాటులోకి రావడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. అదనంగా సేవింగ్స్ ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, డిజిటల్ బ్యాంకింగ్ వంటి సేవలు కూడా అందించనున్నారు.సభ్యులు ఖాతాదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని బ్యాంకు అధికారులు సూచించారు. స్థానిక సహకార సంఘాలతో కలిసి పనిచేయడం ద్వారా ఈ శాఖ గ్రామీణాభివృద్ధికి దోహదపడనుంది. మొత్తానికి, ఈ శాఖ ప్రారంభం హసన్ పర్తి ప్రాంతానికి ఆర్థిక పరంగా కొత్త ఊపుని తీసుకురానుందని ఆశిస్తున్నారు.

# ఘనంగా శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలానికి చెందిన యువ నాయకుడు గోపగాని శ్రీకాంత్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు నెక్కొండ మాజీ ఎంపిపి, తెలంగాణ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ సభ్యుడు గటిక అజయ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, పత్తిపాక మాజీ సర్పంచ్ బొల్లెబోయిన వీరస్వామి యాదవ్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు కారింగుల సురేష్ గౌడ్, అప్పలరావుపేట మాజీ సర్పంచ్ వడ్డే సురేష్, తదితరులు పాల్గొన్నారు. యువ నాయకుడు శ్రీకాంత్ గౌడ్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరాలని నాయకులు ఆకాంక్షించారు.

# సిబిఎస్ఇ పరీక్ష ఫలితాల్లో ఎస్ఆర్ విద్యార్థుల విజయభేరి

**ప్రజాపక్షం/హనుమకొండ :** బుధవారం సీబీఎస్ఈ బోర్డ్ వారు ప్రకటించిన సీబీఎస్ఈ టెన్త్ పరీక్ష ఫలితాలలో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు విజయభేరి మ్రోగించారు.ఎస్ఆర్ విద్యాసంస్థలకు చెందిన బొక్క హర్షవర్ధన్ (నెం.28145278) జాతీయ స్థాయిలో 491/500 మార్కులు సాధించారు.వంగపెల్లి సంహిత (నెం. 28145399) జాతీయ స్థాయిలో 485/500 మార్కులు, పెంచల క్షేత్రిక (నెం. 28145396) జాతీయ స్థాయిలో 482/500 మార్కులు, భానోతు వర్షిత్ (నెం. 28145277) జాతీయ స్థాయిలో 482/500 మార్కులు, భానోతు సుధేష్ణ 480/500 మార్కులు సాధించి ఎస్ఆర్ కీర్తి ప్రతిష్టను జాతీయ స్థాయిలో నిలబెట్టినారు. ఇంతటి విజయానికి కారణం క్రమశిక్షణతో కూడిన విద్య, పటిష్టమైన పాఠ్య ప్రణాళిక, అంకిత భావం కలిగిన ఉపాధ్యాయ బృందం అని, ప్రస్తుత పరిస్థితులలో విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని ఆచరణ పరుస్తూ ఒత్తిడి లేని వాతావరణంలో, క్రమశిక్షణ సృజనాత్మకతతో కూడిన విద్యను అందిస్తున్నామని ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ. వరదా రెడ్డి తెలిపారు. తమ విద్యా సంస్థలలో పోటీ పరీక్షలను ఎదుర్కొనేవిధంగా ఎస్సెస్సీ విద్యార్థులకు ఐఐటీ, మెడికల్ ఫౌండేషన్ లలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులను అన్ని పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి గాను ఒక బృహత్తరమైన పద్ధతిలో ప్రైమ్ స్కూల్స్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించామని తెలిపారు. ఈ అఖండ విజయాన్ని సాధించి విద్యార్థులను, ప్రోత్సహించిన వారి తల్లితండ్రులను, అధ్యాపక బృందానికి ఎస్ఆర్ విద్యా సంస్థల అధినేత వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి అభినందనలు, శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సంవత్సరం కూడా జేఈఈ (మెయిన్స్)2026 లో జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారని, ఈ ఫలితాలు విద్యార్థులందరికి స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు.

## ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను సజావుగా నిర్వహణ



**ప్రజాపక్షం/ జనగామ :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను సజావుగా నిర్వయించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు కోసం జిల్లాలో 236 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగాలన్నారు. ధాన్యం కొనుగోళ్లపై బుదవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు కోసం జిల్లాలో 236 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్రాను. కొనుగోలు కేంద్రా ల్లో మౌలిక వసతులు కల్పించాలని సేకరించిన ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సరగా నిర్వయించాలన అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులు తమ పంటను సకాలంలో విక్రయించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. తేమ శాతం, తూకం చెల్లింపుల విషయంలో పారదర్శకత పాటించాలన, ధాన్యం సేకరణలో ఎటువంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలన్నారు. టార్పిలిన్సలు, గన్నీ బ్యాగులు సరిపడా అందుబాటులో ఉంచాలని, ధాన్యం కొనుగోల్లు పూర్తయిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించేలా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో డెం సివిస్ హథీరాం, ఆర్‌టిఓ శ్రీనివాస్‌గౌడ్, డిఒ అంబికాసోని, డిసివిఎస్‌ఒ పావని, అడిషనరల్ డిఆర్‌డిఓ నూరుద్దీన్, డిసిఓ కోదండరాములుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భట్రాజు సంఘం అధ్యక్షునిగా పృథ్విరాజు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** తెలంగాణ భట్రాజు సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బచ్చన్నపేటలోని వాణి హైస్కూల్‌లో నిర్వహించిన ఈ ఎన్నికల ప్రక్రియకు రిటైర్డ్ ప్రొఫెసర్ డా. సీవీ జయవీర్ రాజు ఎన్నికల అధికారిగా, కొనగంటి దయాకర్ రాజు పరిశీలకులుగా వ్యవహరించారు. జిల్లా అధ్యక్షునిగా భాస్కరుని పృథ్విరాజు ఎన్నిక కాగా సంఘం బలోపేతానికి అందరినీ కలుపుకుని పోతానని ఆయన అన్నారు. ప్రధాన కార్యదర్శిగా కిషన్ రాజు, కోశాధికారిగా గిరిధర్ రాజు, ఉపాధ్యాక్షులుగా నర్సింహరాజు, మహేందర్ రాజు, శ్రీనివాస్ రాజు, ప్రచార కార్యదర్శి సుదర్శన్ రాజు, సంయుక్త కార్యదర్శి పవన్ రాజు, కార్యదర్శులు రాఘవేంద్ర రాజు, రమేష్ రాజు, రాజు, రామరాజు, కార్యవర్గ సభ్యులుగా రమేష్ రాజు, ప్రభాకర్ రాజు, ప్రకాశ్ రాజు, రఘుభూషన్ రాజులు ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ అందరి సహకారంతో భట్రాజుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయవీర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే రోడ్డు భద్రతా దూతలు

### ములుగు ఎస్‌పి కేకన్ సుధీర్ రాంనాథ్



**ప్రజాపక్షం/ములుగు :** విద్యార్థులే రోడ్డు భద్రత దూతలు అని ములుగు జిల్లా ఎస్‌పి కేకన్ సుధీర్ రామనాథ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా ములుగు మండలంలోని బండారుపల్లి సోషల్ వెల్ఫేర్ స్కూల్, పస్రాలోని ఎస్ఎస్ గార్డెన్స్‌లో మెరిట్ స్కూల్, సెయింట్ మేరీస్ హైస్కూల్ విద్యార్థులతో ఎస్‌పి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 1200 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ అవగాహనలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ తన ఇంట్లోని పెద్దలకు, పక్కింటి వారికి, తమ స్థానిక ప్రాంతాల్లోని వ్యక్తులకు రోడ్డు భద్రతా నియమాల గురించి తెలియజేయాలని సూచించారు. ఎస్‌పి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని, వారి కుటుంబ సభ్యులు వారి కోసం ఇంట్లో ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపకూడదని, సీట్ బెల్టు ధరించాలని, వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి, ములుగు సిఐ సురేష్, ఎస్ఐ బుట్ట చంద్రశేఖర్, పాఠశాల సిబ్బంది పాల్గొనగా, పస్రా నందు పస్రా సిఐ దయాకర్, పస్రా ఎస్ఐ తాజుద్దీన్, అంజనేయులు, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# భూక్య జంపన్న సేవలు జిల్లాకు ఆదర్శం

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి



**ప్రజాపక్షం/ములుగు :** భూక్య జంపన్న సేవలు జిల్లాకు ఆదర్శమని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు అన్నారు. ములుగు జిల్లా యువతీ యువకుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న 4వ విడత మెగా జాబ్ మేళా మంగపేట మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌బాబు మాట్లాడుతూ జంపన్న తీసుకుంటున్న ప్రతి అడుగు అభినందనీయం, వరుసగా జాబ్ మేళాలు నిర్వహిస్తూ వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం గొప్ప విషయమని, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు యువతీ యువకులు స్థానిక ప్రజలు మాట్లాడుతూ ఇటువంటి నాయకులే నిజమైన ప్రజా సేవకులని, మాటలకే పరిమితం కాకుండా పనులతో ముందుండే భూక్య జంపన్న లాంటి వారే లీడర్‌గా రావాలని అభిప్రాయపడ్డారు. ఆయన సేవలు మరింత విస్తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీర్ రావు, తాటి కృష్ణ, చిట్టిమల్ల సమ్మయ్య, కొమరం ధనలక్ష్మి, సిద్దం లక్ష్మణరావు, తుక్కని శ్రీనివాస్, కూర్బన్ అలీ, యలవర్తి శ్రీనివాసరావు, సత్యనారాయణ, చారి, అయూబ్, కాటూరి సుగుణ, స్థానిక నాయకులు ఎంపెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గోవిందరావుపేటలో బాలామృతంపై తప్పుడు ప్రచారం



**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** గోవిందరావుపేటలో చిన్న బాబు మరణించిన దాని గురించి అంగన్వాడీకి వచ్చిన బాలామృతం అని తప్పుడు ప్రచారం చేస్తూ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, లబ్ధిదారుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనిన్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. సరోజన, కె. సమ్మక్క అన్నారు గత 20 సంవత్సరాల నుండి వచ్చే బాలామృతం పిల్లల ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయడానికి ఇచ్చే బాలామృతాన్ని ఇలా తప్పుడు ప్రచారం చేస్తూ లబ్ధిదారులు పిల్లలను కూడా భయభ్రాంతులకు గురి చేసే విధంగా చేస్తున్నారు. ఇలాంటి ప్రచారాలు చేసే ముందు నిజ నిజాలు తెలుసుకొని ప్రచారం చేస్తే బాగుంటుంది అంగన్వాడీ టీచర్లుగా మేము ఈ విషయాన్ని ఖండిస్తున్నాము ఐసిడిఎస్ అంటేనే పిల్లలకు తల్లులకు గర్భిణీ, బాలింతలు, కిశోర బాలికల అందరికీ అది ఒక పుట్టినిల్లు లాంటిది. అలాంటి వాళ్లకు సేవలందించే అంగన్వాడీ టీచర్లను, హెల్పర్లను ఇలా మనోభావాలు దెబ్బతీసే విధంగా కొంతమంది వ్యవహరిస్తున్నారు లబ్ధిదారులు అసలు పిల్లలకు బాలామృతం పెట్టాలా వద్దా అని కూడా ఈ రోజు తల్లులు ఆలోచించే పరిస్థితిలో ఉన్నారు బాలామృతం అంటేనే ఆరు నెలల నుండి మూడు సంవత్సరాలకు పిల్లలకు అది ఎంతో ఆరోగ్యాన్ని అభివృద్ధి చేస్తుంది అప్పుడే పిల్లగాడు కండరాల మానసిక శారీరక అభివృద్ధికి మా బాలామృతం పోషకాహారం ఎంతో తోడ్పడుతుందని గవర్నమెంట్ తీసుకు వచ్చిన దాన్ని మేమెంతో జాగ్రత్తగా తల్లుకు అవేర్‌నెస్ కల్పించి, దాని ఏ విధంగా మేము చెప్పి దాన్ని భద్రంగా ఉంచే పదార్థాన్ని ఈ రోజు విషపదార్థంగా ప్రచారం చేసి ఇబ్బంది పెట్టడం సరైనది కాదన్నారు.

# ప్రజాపాలన –ప్రగతి ప్రణాళికపై నేడు సమావేశం

### ఎంపిడిఒ ఎం. మమత



**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు పై కీలక సమావేశం నేడు నిర్వహించనున్నారు ఈ మేరకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం మమత తెలిపారు ములుగు జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు ఈ సమావేశం ఏప్రిల్ 16 న ఉదయం 10 గంటలకు గోవిందరావుపేట రైతు వేదికలో జరగనుంది మండలంలోని అన్ని శాఖల నోడల్ అధికారులు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఈ సమావేశానికి హాజరై 99రోజుల కార్యచరణ ప్రణాళిక అమలు పై సమగ్రంగా చర్చించనున్నారు ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాల పురోగతి గ్రామ స్థాయిలో అమలు జరుగుతున్న పనుల పై సమీక్షతో పాటు భవిష్యత్ కార్యాచరణ పై దిశానిర్దేశం చేయనున్నారు అందువల్ల మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల సిబ్బంది అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని అధికారులు సూచించారు.

## ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### తహసీల్దార్ సృజన్ కుమార్

**ప్రజాపక్షం/గోవిందరావపేట :** జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాల మేరకు గోవిందరావుపేట మండల తహసీల్దార్ సృజన్ కుమార్ మండల ప్రజల్ని అప్రమత్తం చేసినారు ఎండలు గత కొన్ని రోజుల నుండి 35 నుంచి 45 డిగ్రీల వరకు ఎండలు విపరీతంగా పెరగడం వలన ప్రజలు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు ఎవరు వెళ్లొద్దని ఎండల వల్ల గోవిందరావుపేట మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆదేశాలు జారీ చేసినారు విపరీతంగా ఎండలు ఉన్నందువలన ప్రజలు పొద్దుగాలనే వారి కార్యక్రమాలను ముగించుకొని ఇండ్ల వద్దనే ఉండాలని మండల ప్రజలకు సూచించానారు ఎవరికైనా మండలంలో ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న సమయంలో వడదెబ్బలు తగులుతే మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని ఎమ్మార్వో సృజన్ కుమార్ అన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల బస్సుల తనిఖీ




**ప్రజాపక్షం/ములుగు :** ములుగు పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన స్కూల్ బస్సులను ములుగు జిల్లా ఎస్‌పి సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ఆదేశాల మేరకు తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో సిఐ సురేష్ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రయివేట్ విద్యాసంస్థల బస్సుల యొక్క ఫిట్‌నెస్, పొల్యూషన్, డ్రైవన్ లైసెన్స్, ఇతర పత్రాలను పరిశీలించారు. అనంతరం బస్ డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా వారిని వారి గమ్యస్థానానికి చేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు సిఐ సురేష్, జిల్లా ఆర్‌టిఓ అధికారి శ్రీనివాస్, ములుగు ఎస్ఐ ఉపేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు మద్దతు ధర

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటుచేస్తున్న కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని స్టేషన్‌ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం మండలంలోని జఫర్‌గడ్, తమ్మడపల్లి, తిమ్మాపూర్, హిమ్మత్‌నగర్, సూరారం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో సర్పంచ్‌లు కుల్ల మోహన్ రావు, పులి సమ్మయ్య, ప్రభాకర్, స్వప్న, సంధ్య, మమత మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ తమ పంటలను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. రైతులు మోసపోవద్దని పండించిన ధాన్యానికి మక్కలకు గిట్టుబాటు ధర రావాలంటే కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాపల్లి సర్పంచ్ సుభాష్ చంద్రబోస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లయ్య, గ్రామ అభివృద్ధి కమిటి చైర్మన్ బ్రహ్మారెడ్డి, నాయకులు కరుణాకర్‌రావు, బిక్షపతి, కృష్ణమూర్తి, యాదగిరి స్వామి, యాదగిరి, ఉప సర్పంచ్ కుమార్, కుమారస్వామి, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలో చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ కార్యక్రమం ఎంఈవో పోతుగంటి నర్సయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐ జానకీరామ్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, అన్నయ్యలకు రోడ్డు భద్రత నియమావళిని పాటించమని చెప్పాలని తెలియజేశారు. కార్లలో సీట్ బెల్ట్‌లు, బైక్ నడిపేటపుడు హెల్మెట్స్, వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌వో పవన్ కుమార్, ఏఎంవీఐ మహేష్ గౌడ్, ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.

## నీహెల్మెట్ నీకుటుంబానికి రక్షణ

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత నియమాల్లో బుధవారం రాంపూర్ ఉన్నత పాఠశాలలో హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత తెలియజేస్తూ విద్యార్థులకు లెటర్ రైటింగ్ పోటీ నిర్వహించడం జరిగిందని ఇన్చార్జి హెచ్ఎం ఈశ్వరయ్య తెలిపారు. ఈ పోటీలలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన దనేష్, మదియా బేగం, రిషికలను నిజాంపేట పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ బహుమతులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండి పైన వెళ్లేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి అని వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలి అని రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి అని విద్యార్థులు తెలుసుకొని తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం అర్జున్, నరేష్, కుమారస్వామి, పోలీస్ కానిస్టేబుల్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## నగదు పురస్కారం అందజేత

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని అబ్లాపూర్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లప్పను అభినందిస్తు నగదు పురస్కారాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో అత్యధిక పని దినాల కల్పన లో మొదటి 5 స్థానాల్లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ మరియు మేట్ లకు నగదు ప్రోత్సాహం అందజేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో ఎక్కువ పని దినాలు కల్పించిన ఫీల్డ్ అసిసెటంట్ లకు నగదు ప్రోత్సాహం అందించినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా స్థాయిలో అత్యధిక పని దినాల కల్పనలో 5వ స్థానంలో ఉన్న ఆయనకు 1000/ రూపాయలు నగదును డిఆర్డిఓ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విష్ణువర్ధన్, ఏపిఓ మహిపాల్ రెడ్డి, ఈసీ యాదగిరి ఎల్లప్పను అభినందించారు. ఇదే స్ఫూర్తితో పనులు కొనసాగించాలని వారు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు.

## అయ్యప్ప స్వామి ఆలయానికి భూమి పూజ

**ప్రజాపక్షం/గార్ల :** గార్ల మండల కేంద్రంలోని స్థానిక రైతువేదిక సమీపంలో అయ్యప్ప స్వామి ఆలయానికి బుదవారం నాడు సర్పంచ్ బానోత్ పార్వతి హతిరామ్ నాయక్ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ పాల్గోన్నారు. ఆలయ నిర్మాణం కొరకు గ్రామపంచాయతీ పరిదిలోని ప్రభుత్వ భూమిని పంచాయతీ సభ్యుల తీర్మాణంతో ఆలయ నిర్మాణానికి కేటాయించి శంకుస్థాపన నిర్వహింవచారు. ఆలయ నిర్మాణాన్ని దాతల సహకారంతో నిర్మించనునట్లు అయ్యప్ప భక్త మండలివారు తెలిపారు. ,తోడేటి శ్రీనివాస్, మాజీ మార్కుట్ కమిటి చైర్మన్ భుక్య నాగేశ్వరరావు, చిన్నబంజర సర్పంచ్ మోతీలాల్, కాంగ్రేస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పళ్ల నర్సయ్య, యాకూబ్ పాష, ఉపెందర్ రెడ్డి అయ్యప్ప స్వాములు పాల్గోన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల లబ్ధిదారులకు పంపిణీ



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల కేంద్రంలో బుధవారం రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు. సమావేశ ప్రారంభంలో స్థానిక సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్, ప్రోటోకాల్ ప్రకారం ఎంపీడీవో శ్రీనివాస్ సభా వేదిక పైకి ఆహ్వానించారూ దీంతో సర్పంచ్ కృష్ణ గౌడ్ వేదికపైకి చేరుకోగానే కౌడిపల్లి గ్రామానికి చెందిన దుర్గా రెడ్డి, సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ ని వేదిక పైకి ఎలా ఆహ్వానిస్తారని ప్రశ్నించగా నీవు ఏ ప్రోటోకాల్ ప్రకారం ఏ హోదాలో అడుగుతున్నావని, దుర్గారెడ్డిని సర్పంచ్ కృష్ణ గౌడ్ గట్టిగా నిలదీశారు. దీంతో ఒక్కసారిగా రైతు వేదిక రస బసాగా మారింది. స్థానిక సర్పంచికి ప్రోగ్రాం గురించి ఆలస్యంగా అధికారులు సమాచారం అందించడం సరికాదన్నారు. ఇరు వర్గాల వాదనలతో రైతు వేదిక దద్దరిల్లింది స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి కలగజేసుకొని ఇరువురిని సమన్వయం పాటించాలని ఇవి రాజకీయ సమావేశం కాదని సభా సాంప్రదాయాలను అందరూ గౌరవించాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమానికి ప్రోటోకాల్ ఉంటుందని అది అందరూ పాటించాలని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే ఆయా గ్రామాల సర్పంచుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, డిఎల్ పి ఓ సాయి బాబా, హౌసింగ్ డిఇ ప్రభు, ఏఈ అభిషేక్, ఎస్సై అమర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకోవాలి



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గ్ మండలం లోని ముస్లాపూర్, అప్పాజీపల్లి , రెడ్డిపల్లి,గ్రామాలలో, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను బుధవారం శేషారెడ్డి, తాసిల్దార్ మల్లయ్య కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర క్వింటాలుకు 2389 రూపాయలు సాధారణ వరి ధాన్యం రకానికి 2,369 రూపాయలు మద్దతు ధర అందిస్తుందని దళారులకు నమ్మి మోసపోకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు. రైతు నియమ నిబంధనలను అనుసరించే తగిన ధ్రువ పాత్రలు సమర్పించి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నరసింహారెడ్డి, సర్పంచులు పడిగే జ్యోతి, గందలి రవికుమార్, శశిధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీరన్న రమ్య భూమ్ రెడ్డి, ఏవో రాజేష్, ఏఈఓ నవీన్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి అంజాగౌడ్, ఉపాధ్యక్షుడు సాయిబాబా, సొసైటి నిర్వాహకులు, శివ గౌడ్, సాయి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంతో.... ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దు




**ప్రజాపక్షం / గజ్వేల్:** నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని, అలాగే రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ సిఐ మురళి, టౌన్ సీఐ రవి కుమార్ స్పష్టం చేశారు. ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో రోడ్డు ప్రమాదాలు, భద్రతపై బుధవారం అవగాహన కల్పించారు. విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి ప్రాణం ఎంతో విలువైనదని, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని స్పష్టం చేశారు. మానవ తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతుండగా, వేగంగా వాహనం నడపడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంగించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం తదితర కారణాలతో అమాయకుల ప్రాణాలు బలిగొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పని ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్బెల్ట్ వేసుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ మాట్లాడవద్దని, ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేయోద్దని, వేగ పరిమితి మించకూడదని, పాదచారులు జీబ్రా క్రాసింగ్ ఉపయోగించాలని కోరారు. రోడ్డు భద్రత మనందరి బాధ్యతగా గుర్తించి జాగ్రత్తగా డ్రైవ్ చేసి సురక్షితంగా ఇంటికి చేరాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు ఇన్నారెడ్డి, రాయప్ప పాల్గొన్నారు. అనంతరం ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో విద్యార్థులు మానవహారం నిర్వహించారు.

## విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు ఎంతో ఉపయోగం



**ప్రజాపక్షం/ మెదక్ :** పదవ తరగతి విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఫీజు రాయితీలలో ధ్రువీకరణ పత్రాలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. తూప్రాన్ మున్సిపాలిటీ కార్యలయంలో బుధవారం తూప్రాన్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులకు క్యాస్ట్, ఇన్కమ్, బర్త్ సర్టిఫికెట్లను తూప్రాన్ ఆర్డీఓ జై చంద్రరెడ్డి, తాశీల్దార్ చంద్రశేఖర్, సంబంధిత ప్రజా ప్రతినిధులతో కలిసి పదవ తరగతి చదువుతున్న 241 విద్యార్దులకు ధ్రువీకరణ పత్రాలు కలెక్టర్ ప్రతిమా సంగ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ కార్పొరేట్ స్థాయి ధీటుగా నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తుందని దానికి అనుగుణంగా ఉన్నత విద్యను అభ్యసిస్తూ ఉన్నతా శిఖరాల అధిరోహించాలని ఆకాంక్షించారు. మీరు పొందిన సర్టిఫికెట్లు ఫీజు రాయితీలలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలను విరిగా పాఠశాలకు పంపించి చదువుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మండలంలోని ముసలాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం అరైవ్ అలాయు ప్రోగ్రాం ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు రోడ్డు భద్రత డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించారు. విద్యార్థులతో మానవహారం రోడ్డు భద్రత ప్రతిజ్ఞను చేసి రోడ్డు భద్రత డ్రాయింగ్ కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పడిగే జ్యోతి ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బత్తుల స్వప్న కాంటాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి, ఏపీఎం అశోక్, సీసీలు వెంకటరాజ్యం, రవీందర్, అమృత, కార్యదర్శి స్రవంతి, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, మధు, పరశురాములు, నీలం బాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి మరియు నీట్ పరీక్షల్లో సివి రామన్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి బహుమతులు

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** ఈ అబ్బాస్ అకాడమి వారు నిర్వహించిన ఐ ఐ టి మరియు నీట్ పరీక్షల్లో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానాకి చెందని సి , వి రామన్ ఇంగ్లీస్ మీడియాం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు హైద్రాబాద్ లో నిభాతీయ విద్యభవన్ లో నిర్వహించిన మాథ్యమెటిక్స్, జనరల్ సైన్సి బిజినెస్ ఆప్టిట్యూడ్, మెంటల్ ఎబిలిటి వంటి ఆంశాల్లో నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో సి వి రామన్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రథమ, ద్వితీయా , తృతీయ ర్యాంకులు సాధించడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ కాయిత నారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి చదువుకుంటే ఉన్నశిఖరాలకు ఎదగవచ్చని విద్యలో మంచి ప్రతిభ కలిగిన వారు భవిశ్వత్తులో ఉన్నత మైన జీవితం గడపవచ్చని ఆన్నారు ఈ సందరర్భంగా విద్యార్థులకు స్వీట్ల పంపిని చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గోన్నారు.

## ధాన్యం కోనుగోళ్లను ప్రారంభించిన చైర్మెన్

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ లో సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం మార్కెట్ కమీటి చైర్మెన్ కంది పతిరుపతిరెడ్డి ఆత్మ కమీటి చైర్మెన్ జంగపెల్లి ఐలయ్య తో కలిసి వరిధాన్యాం కొనుగోళ్లను ప్రారంబించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమంను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కొనుగోళ్లను ప్రారంబించామని తెలిపారు. రైతుల ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించకుండ ప్రభుత్వకేంద్రాల్లో తమ ధాన్యంను ఆమ్ముకొవాలని తెలిపారు. రైతుల వరిధాన్యంను నాణ్యతతో తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాల్ కు ఏ గ్రేడ్ ధర 2389 రూపాయలు ధరగా కామన్ వెరైటి 2369 ధరగా చెల్లించబడుతుందని తెలిపారు. ఆదనంగా సన్నరకం వడ్లకు 500రూపాయలు బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కొనుగోళ్ల ద్వారా కొనుగోళ్లు చేసే వారికి ఏలాంటి మోసం ఉండదని ఆన్నారు. ప్రతి రైతు ప్రభుత్వ కొనుగోళ్ల ద్వారా తమ ధాన్యాంను ఆమ్ముకుని రైతులు సకాలంలో తమ డబ్బులు పోందవచ్చని ఆన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్మెన్ చిత్తారి పద్మ, వైస్ చైర్మెన్ బంక చందు, డైరెక్టర్లు మడప యాదవరెడ్డి, బాలయ్య, బొంగోని శ్రీనివాస్, కె రవిందర్, మున్సిపల్ కౌన్సిలర్లు కె రమేశ్, విద్యాసాగర్, కొండ సతీష్, బొమ్మగాని రాజు , వల్లపు రాజు, వ్యావసాయ ఆధికారి, పూజా, రైతులు , నాయకులు పాల్గోన్నారు.

## అల్లూరి రాజేశ్వరావుని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/గణపురం:**గణపురం తహసీల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అడ్లూరి రాజేశ్వర్ రావు ని గణపురం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మి నరసింహారావు, సర్పంచ్ లు ఉడుత సాంబయ్య యాదవ్, తోట రాకేష్,కొడారి హైమావతి ధనుంజయ, సీనియర్ నాయకులు భైరగాని కుమారస్వామి, కట్ల శంకరయ్య, పెంచాల రవీందర్, పల్లెవేణి సదయ్య, మామిండ్ల సాంబయ్య, మద్దెల అశోక్, మంతుర్తి భద్రయ్య, రమణకర్, గ్రామ శాఖ అధ్యక్షులు హాఫీజ్, చెన్నావోయినా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## యువత భవిష్యత్తుకు భూక్య జంపన్న భరోసా

**ప్రజాపక్షం/మంగపేట** :ములుగు జిల్లా యువతీ యువకుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ విడత మెగా జాబ్ మేళా మంగపేట మండల కేంద్రంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సాగిన ఈ కార్యక్రమం నిరుద్యోగ యువతకు ఆశాకిరణంగా మారింది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకూ యువతకు ఉపాధి అవకాశాలు అందించాలనే స్పష్టమైన లక్ష్యంతో భూక్య జంపన్న చేపడుతున్న ఈ జాబ్ మేళాలు జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాయి. ఈ కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ, చిట్టిమల్ల సమ్మయ్య, కొమరం ధనలక్ష్మి , సిద్ధంశెట్టి లక్ష్మ ణరావు, తూక్కాని శ్రీనివాస్, కుర్భన్అలీ, యలవర్తి శ్రీనివాసరావు, సత్యనారాయణ చారి, అయూబ్ , కాటూరి సుగుణ, ఏంపెల్లి రాజు, పడిదల మహేందర్,అన్నారపు నాగార్జున, వివిధ కంపెనీల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## 20న మేడిగడ్డకు సిఎం రాక

ఏర్పాట్ల పరిశీలనలో జిల్లా అకారులు

ప్రజాపక్షం/మహాదేవపూర్;ఈ నెల 20 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డ పరిశీలనకు రానున్న నేపథ్యంలో జిల్లా అధికారులు ఏర్పాట్లను వేగవంతం చేసారు.ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభ నిర్వహణకు అనువుగా ఉన్న ప్రదేశాన్ని పరిశీలించే క్రమంలో బుధవారం కాటారం మండలంలోని నస్తూరుపల్లి వద్ద బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరిశీలించారు.సభా వేదిక,పార్కింగ్ సదుపాయాలు,భద్రతా ఏర్పాట్లు,ప్రజలకు మౌళిక సదుపాయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ చైర్మెన్ ఐత ప్రకాష్ రెడ్డి,జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు,కాంగ్రేస్పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్,తహసీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ బాబు,డిఎస్పీ సూర్యనారాయణ,మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు,కాంగ్రేస నాయకులు కట్కం అశోక్,చల్ల తిరుపతి రెడ్డి,విలాస్ రావు,జవ్వాజి తిరుపతి,శిరాజ్,మాజీ జడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్,పాల్గొన్నారు.

## ఎల్.పి.జి గ్యాస్ కొరత లేదు..ఇంటి వద్దకే సరఫరా



ప్రజాపక్షం/సంగారెడ్డి :జిల్లాలో ఎల్.పి.జి వంట గ్యాస్ కొరత లేదని, ప్రతి ఇంటికి గ్యాస్ సరపరాకు ఎటువంటి అంతరాయం లేకుండా అందించాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ మిని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఎల్పిజీ సరపరా మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ,అదనపు కలక్టర్ (రెవెన్యూ)మాదురి లతో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో పౌర సరపరాల శాఖ పోలీసు శాఖల అధికారులు గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కృత్రిమంగా గ్యాస్ కొరత సృషించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన వంట గ్యాస్ను ఇంటి వద్దకే సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లు ,ప్రభుత్వ ఆసుపత్రుల్లో గ్యాస్ సరఫరా పరిస్థితి పై వివరాలు తెలుసుకున్న కలెక్టర్ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు గ్యాస్ కొరత రాకుండా ఎల్.పి.జి సరఫరా కొనసాగించాలని సూచించారు. గ్యాస్పంపిణీలో అక్రమాలు జరగకుండా విజిలెన్స్ అధికారులు తరచు తనిఖీలు నిర్వహించి అక్రమ నిల్వలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గ్యాస్ పంపిణిలో అక్రమాలు జరగకుండా విజిలెన్స్ అధికారులు తరుచూ తనిఖీలు నిర్వహించి అక్రమ నిల్వలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. డిమాండ్కు అనుగుణంగా సరపడా స్టాక్ ను నిర్వహించడంతో పాటు అదనంగా 15 శాతం నిల్వలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్, జిల్లా పౌర సరపరా శాఖ అదికారి (ఇంచార్జీ) రాజేశ్వర్ రవాణా శాఖ అధికారిణి అరుణ, సాంఘీక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, బిసీ వెల్పేర్ అధికారి జగదీష్, డిఎల్ఎంఓఎం అనిల్ కుమార్, ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పి.ప్రతాప్ రెడ్డి, జె. మురలీదర్రెడ్డి, వైవినోద్ కుమార్, పోలీస్ శాఖ అధికారులు సివిల్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై వ్యాసరచన పోటీలు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో బుధవారం ప్రజాపాలన 99 రోజుల్లో భాగంగా రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించామని ఎస్ఐ రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో రోడ్డు భద్రత నియమాలు, మానవహారం, వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశామన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలన్నారు. 18 సంవత్సరాలు పై బడిన వారు వాహనాలు నడపాలని మైనర్లు వాహనాలు నడిపినట్లైతే అట్టి వాహనాన్ని సీజ్ చేసి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనం నడిపినట్లైతే వారిపై కేసు నమోదు చేసి 10వేల రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చారించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ పోలీస్ శాఖ కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, సునీత, కానిస్టేబుల్ హరీష్, గ్రామ సర్పంచ్ నరేందర్, ఉప సర్పంచ్ బాబు, కార్యదర్శి నర్సింలు, ఉపాధ్యాయులు రమేష్, తదితరులు ఉన్నారు.

## హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జనగణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ (ఇండ్ల గణన) ప్రక్రియను పారదర్శకంగా నిర్దిష్ట విదానాలతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబందిత అధికారులకు ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో ఇండ్ల గణన కార్యక్రమం నిర్వహణకు సంబందించిన ఏర్పాట్లపై సంబందిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 11వ తేది నుండి ప్రారంభమయ్యే ఫస్ట్ ఫేజ్ హౌస్ లిస్టింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల గణనలో ఏలాంటి పొరపాట్లు జరగకుండా ఖచ్చితమైన విధానాలను పాటిస్తూ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు ,సూపర్వైజర్లకు ఈ నెల 18 వ తేది నుండి మే 5వ తేది వరకు శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి పనితీరును సమీక్షించాలని సూచించారు. అదే విధంగా స్వయంగా వివరాలు నమోదు చేసుకునే వారికి ఏప్రిల్ 26 నుండి మే 10వ తేది వరకు అవకాశం దీనిపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాదురి, సిపిఓ కార్యాలయ ఏడి గీత ,ఎంకె. నాయక్, ఇంద్రసేనా రెడ్డి ఈడిఎం ఉదయ్,, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## ఎక్స్పైరీ సెలైన్లు ఇచ్చారని అధికారులపై రైతు ఆగ్రహం




ప్రజాపక్షం/శివ్వంపేట : ఎక్స్పైరీ సెలైన్లు ఇచ్చిన పశువైద్యశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని బాదిత రైతు మండిపడ్డారు. మండలంలోని చండి గ్రామానికి చెందిన నర్సింగ్ ఆంజనేయులు అనే రైతుకు చెందిన గేదె అనారోగ్యానికి గురికాగా 1962 పశువైద్య సేవా నంబర్కు కాల్ చేయగా స్పందించిన వైద్యసిబ్బంది ఫాంకు చేరుకొని గేదెను పరిశీలించారు. దీంతో వెంటనే గేదెకు సెలైన్ పెట్టాలని సూచించడంతో మండల కేంద్రమైన శివ్వంపేట పశుసంవర్ధకశాఖ కార్యాలయానికి రైతు చేరుకొని రెండు సెలైన్లు కావాలని వెటర్నరి సిబ్బందిని కోరగా రెండు సెలైన్లు ఇచ్చారు. అవి తీసుకెళ్లి 1962 వైద్యసిబ్బందికి ఇవ్వగా ఈ మందులు 5నెలల ముందే కాలం చెల్లినవి ఉన్నాయని రైతుకు చెప్పడంతో ఆ రైతు ఆందోళనకు గురై పశుసంవర్ధకశాఖ కార్యాలయానికి చేరుకొని వెటర్నరి సిబ్బందిపై మండిపడ్డారు. ఇంత నిర్లక్ష్యంగా కాలం చెల్లిన సెలైన్లు ఇస్తారా, ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది అని ప్రశ్నించారు. జిల్లా అధికారులు స్పందించి ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు ఆక్రమించి అక్రమ ఇంటి నిర్మాణం తక్షణమే తొలగించాల్లి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి 22 వ వార్డు, కొండపల్లి గోపాల్ రావు నగర్ కాలనీలో 12 ఫీట్ల రోడ్డును అక్రమంగా ఆక్రమించి, రోడ్డుమీదా, రోడ్ క్రింద ఉన్నటువంటి మిషన్ భగీరథ పైప్ లైన్ పై అక్రమ కట్టడం, ఇంటి నిర్మాణం చేస్తున్న దానిని తక్షణమే తొలగించాలని, మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో కాలనీవాసులు ధర్నా నిర్వహించి కమిషనర్, మేనేజర్కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ పట్టణ సహాయ కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మామిండ్ల సాంబలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన రోడ్లను , మంచినీటి పైపులైన్లను అక్రమంగా ఆక్రమించుకుంటే కాపాడాల్సిన బాధ్యత కౌన్సిలర్ కి, ప్రజాప్రతినిధు లకు, అధికారులకు లేదా అని వారు విమర్శించారు, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి, కాలనీ ప్రజలకు ప్రస్తుతం ఉన్నటువంటి రోడ్డు ను, మిషన్ భగీరథ పైప్ లైన్ ను యధావిధంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పగిండ్ల లక్ష్మి, పగిలిండ్ల నవీన్, పోతరాజు మల్లయ్య, వెంగలి వాని, బొబ్బిలి వినోద్, గుర్రాల చింటూ, రాము, రవి, జిలకర యాదాద్రి తదితరులు పాల్గొన్నారు.

## డి.హెచ్.పి.ఎస్ వాల్ పోస్టర్ అవిష్కరణ

**ప్రజాపక్షం/మరిపెడ:**దళిత హక్కుల పోరట సమితి ఆధ్వర్యంలో ఈ నేల 17,18 న వరంగల్ పోచమ్మ మైదానంలోని అబ్బాస్ పంక్షన్ హాల్ లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి మహ సభలను విజయవంతం చేయలనీ సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ పిలుపునిచ్చారు.బుధావారం మహబుబాబాద్ జిల్లా మరిపెడలో ఆ సంఘం నాయకులతో కలసి ఆయన మహసభల పోస్టర్ అవిష్కరించారు.ఈ సంధర్బంగా రషిద్ మట్లడుతూ,దళితులు ఇంకా సమాజంలో సామజిక,అర్థిక,రాజాకీయ వివక్ష ఎదుర్కుంటున్నారని,అన్యాయనికి గురి అవుతున్నారనీ,భూ హక్కులు,విద్యా,ఉపాధి,గృహ వసతి,భద్రత,గౌరవ ప్రదమైన జీవనం వంటి మౌలిక హక్కులు పూర్తిగా అమలు కావల్సిన అవసరం ఉందని అన్నారు.దళితులు ఏదుర్కోంటున్నా వివక్ష,దాడులు,అణిచివేత అరికట్టేందుకు కఠిన చట్టలు చేమల్సిన అవసరం ఉందన్నరు.రాజ్యంగా హామీలను పూర్తిగా అమలు చేయలనీ ప్రభుత్వన్ని డిమండ్ చేశారు.దళిత యువతను చైతన్య పరచి సంఘటిత శక్తిగా మార్చి సామాజిక న్యాయం పోందడమే లక్ష్యంగా ఈ మహసభలను నిర్వాహిస్తూన్నమనీ అన్నారు.అన్ని వర్గల ప్రజలు భారీ సంఖ్యలో ఈ సమావేశాలకు హాజరై విజయవంతం చేయలనీ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి చీరంజీవి,జగన్,గణేష్,రాములు,వెంకటేష్, పాల్గోన్నారు.

## ఐటి మినిస్టర్ను కలిసిన తెలంగాణ మీ సేవ ఆపరేటర్స్ అసోసియేషన్ సభ్యులు

రాష్ట్ర జనరల్ సెక్రటరీ కొత్త కిరణ్ కుమార్

**ప్రజాపక్షం/గణపురం:**ఐటి మినిస్టర్ను కలిసిన తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కొత్త కిరణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మీసేవ ఆపరేటర్లు అందరూ కలిసి బుధవారం ఉదయం తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని వారి స్వగృహం ధన్వాడలో కలవడం జరిగింది. ఈ మధ్యే మీసేవ కమిషన్ పెంచిన మేరకు కృతజ్ఞతాభావంతో పుష్పగుచ్ఛన్నీ అందించారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు మీసేవ ఆపరేటర్లను అభినందించి తెలంగాణ ప్రభుత్వం మన మీసేవ ఆపరేటర్ల పక్షాన ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టిఎమ్ఓఏ కార్యవర్గ సభ్యులు సిరికొండ రామారావు, గౌరోజు విష్ణుమూర్తి, లావుడ్య వినోద్ కుమార్, తిరుపతి రెడ్డి, అనిశెట్టి రాజు, నాగరాజు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యం

ప్రజాపక్షం/మహాదేవపూర్:రహదారి భద్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా అరీవ్,అలీవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎస్సై పవన్ కుమార్,సాయి శశాంక్ అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రోడ్డు భద్రతా నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని హెల్మెట్ ప్రాముఖ్యత,ట్రాఫిక్ నాయమాలు పాటించడం,రోడ్డు సురక్షితంగా దాటడం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఇందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించే విధంగా లేఖలు రాయించి విద్యార్థులచే తల్లిదండ్రులకు పంపించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 18న జరిగే ఉద్యమకార ఫోరం రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/భూపాలపల్లి :ఈనెల 18న హైదరాబాదులో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు మండల రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల రవీందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ తార్నాక మర్రి చెన్నారెడ్డి భవన్లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదస్సుకు తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. గ ఈ సదస్సు కు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు పలువురు ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారని, మన హక్కుల సాధన కోసం ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగాతెలంగాణ ఉద్యమకారులు స్వచ్ఛందంగా తరలి రావాలన్నారు.

## మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించాలి



ప్రజాపక్షం/భూపాలపల్లి :మహిళలు ఆర్థిక స్వలంబన సాధించడం ద్వారా కుటుంబ వ్యవస్థ బలపడుతుందని భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రమణారావు తెలియజేశారు. కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అంబేద్కర్ స్వయం శిక్షణ లో భాగంగా ఏర్పాటు చేసిన టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మహిళ సాధికారత ప్రాధాన్యతను వివరించారు. కళాశాల పూర్వ విద్యార్థులు వితరణ చేసిన కుట్టుమిషన్లతో ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని పూర్వ విద్యార్థుల సమన్వయకర్త డాక్టర్ రుక్సానా మహమ్మద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ కుటుంబాలకు ఎఫ్‌డబ్ల్యూఎఫ్ వరం




ప్రజాపక్షం/తొర్రూరు : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అంటే కేవలం ఉపాధ్యాయ సంఘం మాత్రమే కాదని ఒక కుటుంబమని తాళ్లూరి రాయల్ మరణం యూటీఎఫ్ సంఘానికి తీరని లోటు అని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి అన్నారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ అధ్యక్షతన టీఎస్ యూటీఎఫ్ తొర్రూరు మండల కార్యదర్శి తాళ్లూరి రాయల్ సంస్మరణ సభకు హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ యూటీఎఫ్ సంఘం ఉపాధ్యాయ హక్కులు, సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే సామాజిక స్పృహ కలిగిన సంఘంగా తెలంగాణ రాష్ట్రంలో మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు ఆసరగా నిలుస్తుందన్నారు. ఇప్పటి వరకు 55మంది ఎఫ్‌డబ్ల్యూఎస్ సభ్యులుగా ఉన్న ఉపాధ్యాయులు మరణించారని తెలిపారు. వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.ఆరు లక్షల చొప్పున రూ.కోట్ల ముప్పై లక్షల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. రాయల్ కుటుంబ సభ్యులకు రూ.ఆరు లక్షల ఆర్థిక సహాయం చేశామన్నారు. ప్రభుత్వ ఉద్యోగి మరణించిన వెంటనే అధికారులు అంత్యక్రియలకు రూ.20వేలు చెల్లించాలనే జీవో ఉన్నప్పటికి కనీసం అంత్యక్రియలకు చెల్లించాల్సిన రూపాయలు కూడా చెల్లించే స్థితిలో ఈ ప్రభుత్వం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డబ్ల్యూఎఫ్ చైర్మన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు మల్లారెడ్డి, సోంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.యాకూబ్, మాజీ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్, ఉపాధ్యక్షులు నామా వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ జిల్లా కన్వీనర్ హుస్సేన్, జిల్లా కార్యదర్శి హరినాయక్, జిల్లా ఆడిటర్ సంజీవ, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ బిక్షపతి, మండల అధ్యక్షులు ఎండి.రఫీ, ప్రధాన కార్యదర్శి చైతన్య, మండల కార్యదర్శులు మహేందర్, మమత, మహేష్, పల్లవి, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, యాకయ్య, వంశీకృష్ణ, వెంకన్న, రంజిత్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరుకు ప్రత్యేక నియోజకవర్గ ఏర్పాటు చేయాలని డిమాండ్



ప్రజాపక్షం/గూడూరు:మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు మండలాన్ని ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రకటించాలని దుబ్బరాములు నాయక్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపక అధ్యక్షుడు బానోత్ చందులాల్ నాయక్ డిమాండ్ చేశారు.బుధవారం గూడూరు మండలం కేంద్రంలో ప్రజాపక్షం విలేకరితో చందులాల్ నాయక్ మాట్లాడుతూ గూడూరు మండలాన్ని నియోజకవర్గం ఏర్పాటు చేసే వరకు మా వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రజాప్రతినిధులుకు వినతి పత్రాలు త్వరలో సమర్పిస్తున్నామని వారు తెలిపారు. గూడూరు మండలాన్ని ఉన్న చారిత్రక ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ గతంలో వరంగల్ జిల్లాలోని నర్సంపేట నియోజకవర్గంలో భాగంగా ఉండటం వల్ల భౌగోళిక దూరం కారణంగా అభివృద్ధి ఆశించిన స్థాయిలోజరగలేదని పేర్కొన్నారు.రాష్ట్ర పునర్విభజన అనంతరం గూడూరు మహబూబాబాద్ జిల్లాలో భాగమైనప్పటికీ పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావాలంటే ప్రత్యేక నియోజకవర్గం అవసరమని అభిప్రాయపడ్డారు.గూడూరు పరిసర ప్రాంతాల్లో అనేక గ్రామాలు తండాలు విస్తరించి ఉన్నాయని ఈప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రజాప్రతినిధులు అవసరమనితెలిపారు. గూడూరును నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించడం ద్వారా స్థానిక సమస్యలు వేగంగా పరిష్కారం కావడంతో పాటు మౌళిక సదుపాయాలు మెరుగుపడతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.కాబట్టి రాబోయే నియోజకవర్గాల పునర్విభజనలో గూడూరు ను ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గంగా గుర్తించి స్థానిక ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌ను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.గూడూరు నియాజకవర్గం ఏర్పాటు చేసేంతవరకు ఉద్యమాలు పెద్ద ఎత్తున చేపడతామని వారు హెచ్చరించారు.

## మున్సిపల్ ఆప్షన్ సభ్యుల ఎన్నికలు నిర్వహించాలి




ప్రజాపక్షం/ తొర్రూరు : తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ 2019 ప్రకారం తొర్రూరు మున్సిపాలిటీలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ వి.శ్యాంసుందర్‌కు బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. బుధవారం తొర్రూరు మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహించాలని కోరుతూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వార్డు కౌన్సిలర్లు భూసాని జయమ్మ ఉప్పలయ్య, తూర్పాటి రవి, పేర్ల జంపా, మాద్దుల భవానీలత, అల్లం శ్యామల, కిన్నెర కవిత సతీష్, కర్నె నాగరాజు, పద్మ కిషన్‌నాయక్, చకిలేల అలివేణి నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు చకిలేల మణిరాజ్, భూసాని ఉప్పలయ్యలు వినతి పత్రాన్ని అందజేసిన అనంతరం మాట్లాడుతూ పరిపాలన విభాగంలో చట్టబద్ధంగా మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులను ఎన్నిక నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు నియోజకవర్గ సాధనకు రంగంలోకి యువజన జెఏసి

పజాపక్షం/గూడూరు:గూడూరు మండలాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ మరింత బలపడుతున్న నేపథ్యంలోయువజన జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసి) ఆధ్వర్యంలో ఈనెల 18 న గూడూరు అంగడి సెంటర్‌లో నిర్వహించన్ను సమావేశాన్ని విజయవంతం చేయాలని జేఏసి ముఖ్యసలహాదారు వాంకుడోత్ కటార్‌సింగ్ పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సి ఆవరణలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో యన మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్విభజనలో గూడూరు కు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజల నుంచి విస్తృతంగా డిమాండ్లు వస్తున్నాయని తెలిపారు.ఈ సమావేశానికి వివిధ కుల సంఘాల యువజన విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలతో పాటు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.ఈకార్యక్రమంలో కాయితోజు దేవేందర్ చారి పెసరి శివ బానోత్ రామన్న నాయక్ భూక్య సురేష్ నాయక్ ఎండి రహీంపాష నూకల అశోక్ మండల కుమార్ బానోత్ భాస్కర్ నాయక్ బీదురు హరిష్ గుగులోత్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దళితరత్న అవార్డు అందుకుంటున్న చిట్టిమల్ల మహేశ్

ప్రజాపక్షం/ తొర్రూరు : దళిత సామాజిక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనే ఉద్యమ నాయకుడు చిట్టిమల్ల మహేశ్‌కు దళితరత్న పురస్కారం దక్కింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పలువురు ఉద్యమకారులకు దళిత రత్న అవార్డు దక్కింది. మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన చిట్టిమల్ల మహేశ్ మాల మహానాడు జిల్లా అధ్యక్షునిగా వ్యవహరిస్తూ దళిత అట్టడుగుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. దళిత ఉద్యమాల్లో చురుకైన పాత్రను గమనించిన దళితరత్న పురస్కార కమిటీ మహేశ్‌కు దళిత రత్న పురస్కారాన్ని అందించేందుకు నిర్ణయించింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉత్సవ కమిటీ కో చైర్మన్‌లు మహేందర్, సుదర్శన్ బాబుల చేతుల మీదుగా మహేశ్‌కు దళితరత్న అవార్డు అందజేశారు. అవార్డుకు సహకరించిన ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్‌లకు మహేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

## దళిత హక్కుల పోరాట సమితి సభలు విజయవంతం చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

ప్రజాపక్షం/భూపాలపల్లి :ఈనెల 17నుండి 18 వరకు వరంగల్‌లో జరిగే దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర 2వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. డిహెచ్‌పిఎస్ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, 70 సంవత్సరాల స్వతంత్ర పరిపాలనలో నేటికీ దళితులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారన్నారు. సమానత్వం సామాజిక న్యాయం అభివృద్ధి కుల నిర్మూలన కాగితాలకే పరిమితమై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత బలహీనవర్గాల హక్కుల కోసం అభివృద్ధికి రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్లు గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి ఎన్డీఏ సర్కార్ హరిస్తుందన్నారు. దేశంలో బిజెపి సర్కార్ దళితులపై ఆకృత్యాలు, మానభంగాలు హత్యలు, దాడులు ఇలాంటి దుశ్చర్యలు జరుగుతున్న బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ప్రైవేటు రంగాలలో ఎస్సీలకు రిజర్వేషన్లు తప్పకుండా కేటాయించాలన్నారు. బ్యాక్లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ పనితీరు ఆమోదయోగ్యంగా లేదని అన్ని రంగాల్లో ఎస్సీలను అణగదొక్కుతున్నారన్నారని, ఎస్సీల అభివృద్ధికి డిహెచ్పీఎస్ కృషి చేస్తుందని తెలిపారు. దళిత హక్కుల పోరాట సమితి రెండవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రాజ్ కుమార్ కోరారు. కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పొన్నగంటి లావణ్య, అధ్యక్షులు రాచపల్లి భద్రయ్య, కమలాకర్, వాసంపల్లి రజిత, ఎండి.యాకుబ్ పాషా, శ్రీలత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్థినికి బిఆర్ఎస్ ఆర్థిక సాయం

ప్రజాపక్షం/వాజేడు:ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రానికి చెందిన తల్లాడి శేషయ్యయశోద దంపతుల కుమార్తె తల్లాడి నవ్యశ్రుపికకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం ఆర్థిక సాయం అందించారు. నవ్యశ్రుపిక కరీంనగర్‌లోని చెల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉండటంతో ఆమె చదువును మధ్యలోనే ఆపివేయాలని నిర్ణయించుకున్నది. ఈ విషయం తెలుసుకున్న వాజేడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెనుమల్లు రామకృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు స్పందించారు. జిల్లా నాయకులు గూడవర్తి నరసింహమూర్తి, ములుగు జిల్లా అధ్యక్షుడు కాకలమర్రి లక్ష్మణ్ బాబు సహకారంతో రూ.1,50,000 ఆర్థిక సహాయాన్ని సమీకరించారు. ఈ సహాయాన్ని తెలంగాణ రాష్ట్ర మాజీ జల అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరమల్ల ప్రకాష్ చేతుల మీదుగా విద్యార్థినికి అందజేశారు. గిరిజన కుటుంబానికి చెందిన విద్యార్థినికి విద్యాభ్యాసం కొనసాగించేందుకు సహాయం అందడంతో ఆమె తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వాజేడు మండల మాజీ కోఆప్షన్ సభ్యులు నిజాముద్దీన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాకలమర్రి ప్రదీప్ రావు, పాయం జానకి రమణ, ముదుంబ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం

**ప్రజాపక్షం/నెక్కొండ** : నెక్కొండ మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దయాకర్ తెలిపారు. ఈ సమావేశం నేడు ఉదయం 10.30గంటలకు మహేశ్వరి గార్డెన్‌లో జరగనుంది. ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, యువజన సంఘాలు, రైతు సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరుకానున్నారు.

## సరోజనకు నివాళులు



**ప్రజాపక్షం/నెక్కొండ** : నెక్కొండ మండల కేంద్రానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ రాపాక మంజుల తల్లి మోపర్తి సరోజన అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా ఆమె పార్థివ దేహాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు బుధవారం సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లావుడ్య తిరుమల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట న్యాయస్థానం ఏజిపి అడ్వకేట్ బండి శివ, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్ కుమార్, వెంకటాపురం సర్పంచ్ అఖిల్, వార్డు సభ్యులు విజేందర్, విష్ణు, మార్కెట్ డైరెక్టర్ రమేష్ యాదవ్, ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## లింగయ్య కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/నెక్కొండ** : నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఈదునూరి లింగయ్య పెద్దకర్మ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కుటుంబానికి అండగా నిలుస్తామని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుడ్య తిరుమల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మాజీ ఎంపిటిసి ఈదునూరి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భాను ప్రకాష్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్ కుమార్, ఈదునూరి రమేష్, వెంకటాపురం సర్పంచ్ అఖిల్, నెక్కొండ వార్డు సభ్యులు విష్ణు, విజేందర్, కాంగ్రెస్ నాయకులు ఖలీల్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# హేమచల బ్రహ్మోత్సవాలకు సకల ఏర్పాట్లు

### కలెక్టర్ దివాకర టిఎస్



**ప్రజాపక్షం/మంగపేట** : తెలంగాణలో యాదగిరి గుట్ట తర్వాత రెండవ యాదగిరిగుట్టగా పిలుచుకునే మల్లూరు హేమచల కొండల్లో స్వయంభువుగా వెలసిన శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి, చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి, అమ్మవార్ల ఆలయంలో 27నుండి మే 5 వరకు తొమ్మిది రోజుల పాటు జరిగే శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని స్వామి కల్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి కల్యాణ మండపం వద్ద బుధవారం ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ హేమాచల శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు దూర ప్రాంతాల నుండి భక్తులు స్వామి వారి దర్శనానికి వసారని, వారికి క్యూ లైన్ ఏర్పాటు చేసి దర్శనం కల్పించాలి. అదే విధంగా వేసవికాలం కావునా ఆలయం అంతటా తాగు నీరు చలివేంద్రాలు ఎక్కువగా ఏర్పాటుచేసి భక్తులకు ఇబ్బంది లేకుండా మంచి నీటిని అందించాలని ఆదేశించారు. చింతామణి జలపాతం వద్ద స్నానపు ఘట్టాలు ఏర్పాటు, మహిళలకు దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేకమైన గదులను ఏర్పాటు చెయ్యాలని, విద్యుత్ అధికారులు విద్యుత్‌కు అంతరాయం కలగకుండా పర్యవేక్షణ చేయాలని అదేచించారు. ఆలయ ఉత్సవ కమిటీకి విద్యుత్ అంతరాయము లేకుండా కొత్త జనరేటర్ పర్మినెంటుగా ఆలయానికి ఉండేటట్లు కొనుగోలు చేయాలని, ఆలయ బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు ఆలయం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని వైద్య శాఖను ఆదేశించారు. వాహనాల విషయంలో ట్రాఫిక్ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మ ల్లూ రు శ్రీ లక్ష్మి నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని శాఖల అధికారులు దేవాదాయ శాఖ ఉత్సవ కమిటీ సిబ్బంది సమన్వయంతో కలసి మెలసి పనిచేసి శ్రీ లక్ష్మి నృసింహుని బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్‌పి కిషోర్ కుమార్, ఆలయ ఈఓ వీరాస్వామి, ఎంపిడి ఓ బద్రు నాయక్, ఎస్ఐ టివిఆర్ సూరి, డిపిఓ కొండా వెంకయ్య, పిఆర్ ఈఈ అజయ్ కుమార్, ఎఫ్ఆర్ఓ అశోక్ కుమార్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

### జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్



**ప్రజాపక్షం/లింగాలఘణపురం** : రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్ అన్నారు. బుధవారం, మండలంలోని, మాణిక్యపురం, నాగారం, సిరిపురం, జీడికల్, రామచంద్ర గూడెం, కొత్తపెల్లి గ్రామాలలో, ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు, జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కొల్లూరి శివకుమార్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కాయ కష్టం చేసి, వరి ధాన్యాన్ని పండించి, ధాన్యాన్ని కొనుగోలు చేసే దండుకు, దళారి చేతులలో, రైతులు మోసపోకుండా, రైతులు పండించిన ధాన్యాన్ని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన, ధాన్యం కొనుగోలు కేంద్రంలో, విక్రయించాలని, రైతులకు ప్రభుత్వం ఈ చక్కని అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. రైతు పండించిన ధాన్యానికి గట్టుతో పాటు ధర కల్పించి రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, చీటకోరు సంపత్, బండ శోభ చంద్రమౌళి, చౌదరపల్లి విజయభాస్కర్, గాదెపాక విష్ణు, కొండబోయిన మమత, గొర్రె ఉప్పలమ్మ, శ్రీ రెడ్డి మల్లారెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీలం మోహన్, పిఎసిఎస్ డైరెక్టర్ వేముల క్రిష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, బూత్రేరెడ్డి శ్రీలత రెడ్డి, జీడికల్ దేవస్థానం మూర్తి, మాజీ సర్పంచ్ మార్పు శ్రీనివాసరెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ మాజీ, డైరెక్టర్ బు షిగంపల ఆంజనేయులు, శేఖర్, హాయ్ ఆశాక అధికారులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరశురాంపల్లి రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని పరశురాంపల్లి గ్రామ రైతు వేదికలో బుధవారం ప్రకృతి వ్యవసాయం (సేంద్రియ సాగు) పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమం కింద నిర్వహించిన ఈ శిక్షణలో రైతులు, కృషి సఖులు, గ్రామ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐలయ్య, షార్ప్ ఎన్జీఓ జిల్లా నోడల్ అధికారి మణికుమార్, పరశురాం పల్లీ గ్రామ సర్పంచ్ ఉడుత సాంబయ్య పరశురాం పల్లి ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ లు కట్కూరి స్వప్న, ఉడుత రజిత ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ కట్కూరి తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఉడుత రవీందర్, వ్యవసాయ విస్తరణ అధికారి ఏనుగుల అమూల్య పాల్గొని రైతులకు వివిధ అంశాలపై మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,వ్యవసాయంలో అధికంగా రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం వల్ల నేల సారవంతం తగ్గిపోవడం,పంటల నాణ్యత దెబ్బతినడం, రైతుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయని వివరించారు.ఈ సమస్యలను అధిగమించేందుకు ప్రకృతి వ్యవసాయం ఉత్తమ మార్గమని పేర్కొంటూ, రైతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులను అనుసరించాలని సూచించారు.శిక్షణలో భాగంగా జీవామృతం, నీమాస్త్రం, అగ్న్యాస్త్రం వంటి సేంద్రియ ద్రావణాల తయారీ విధానాలను సవివరంగా వివరించారు. ఈ పద్ధతులు పంటలను పురుగుల నుండి రక్షించడంతో పాటు నేలలో సూక్ష్మ జీవుల పెరుగుదలకు దోహదపడతాయని, దీని ద్వారా పంట దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. కృషి సఖులకు ప్రత్యేక సూచనలు అందిస్తూ, గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంలో వారు ముఖ్య పాత్ర పోషించాలని అధికారులు సూచించారు. రైతులు పరస్పరం అనుభవాలు పంచుకుంటూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్‌లో కరపత్రం, టోపీ, నోట్‌ప్యాడ్, పెన్, గుర్తింపు కార్డు, క్యాలెండర్, జ్యూట్ బ్యాగ్ ఉన్నాయి. ఈ కిట్లు రైతులకు శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయడంలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

## 'దళితరత్న' అవార్డు గ్రహీత సోమయ్యకు సన్మానం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** దళిత సేవలో కృషి చేసి పలువురికి వైద్య సేవలు అందించి దళితరత్న అవార్డు అపూర్వ గౌరవం పొందిన డా. గద్దల యాక సోమయ్యను పీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ సేవలో యాక సోమయ్య ముందుకు సాగుతూ దళితుల హక్కుల కోసం కృషి చేయాలని ఝాన్సిరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడుడు కుమారస్వామి, గ్రామపార్టి అధ్యక్షుడు నాగయ్య, కుమారస్వామి, వెంకన్న, ఐలయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



**ప్రజాపక్షం/రాయపర్తి** : మండలంలోని కేశవపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిలుముల సోమయ్య, తుల్లా కొమురయ్య, నల్లబోతుల ఐలమల్లు, మద్యల మల్లయ్య, ఒగ్గుల సురేష్‌ల కుటుంబ సభ్యులు ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం బాధిత కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నల్లబోతుల సరోజనను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్‌టి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, ములుగురి పున్నమయ్య, జలగం మల్లయ్య, అలుగోజు రమేష్, వాంకుడోత్ బాలు, సాంబరాజు నవీన్, వెంకన్న, రవీందర్, గోలి చంద్రారెడ్డి, శ్రీను, వెంకన్న, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 18న తెలంగాణ ఉద్యమకారుల సదస్సు




**ప్రజాపక్షం/నెక్కొండ** : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో 18న హైదరాబాద్ తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం నెక్కొండ మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు కొత్త సంపత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సదస్సులో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న 250గజాల ఇంటి స్థలం, హెల్త్‌కార్డులు, పెన్షన్, సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత వంటి డిమాండ్లను ప్రస్తావించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ప్రతి తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సరితారెడ్డి, పరకాల భిక్షపతి, పరిపాటి ఇంద్రసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.